# Sri K.V.Srinivasulu

Kuppam Granite Association President

## Sponsored for

## All India Inter-University Ball Badminton Tournament for Women 2017-18

తేది:15.02.2018

ద్రావిడ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల మహిళా బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు సంబంధించి కుప్పం గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసులు రూ.50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. దీనికి సంబంధించి గురువారం వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారిని కలిసి రూ.50వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ... మహిళలకు క్రీడలపై ఆసక్తి పెంచడానికి ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయం విజయవంతంగా జాతీయ స్థాయిలో ఇంటర్ యూనివర్శిటీ పోటీలను నిర్వహించడం హర్షణీయమన్నారు. మహిళలకు క్రీడలపై ఆసక్తిని పెంచేందుకు మున్ముందు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ, రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆచార్య ఎస్.కరీముల్లాలు శ్రీనివాసులును అభినందించారు.

